షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక








సంపుటి : 1 సంచిక : 242 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 2 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 242 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 2 august 2024 PAGES : 8 PRICE : 3/-


# కాక రేపుతున్న బీజేపీ అధ్యక్ష పదవి

రాష్ట్ర బీజేపీలో అధ్యక్ష పీఠం పంచాయితీ మరింత ముదురుతోంది బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై అంత చర్చ ఎందుకు?.. అధ్యక్ష పదవికి పార్టీలో కొత్తగా చేరిన నేతలు పనికి రారా..? పాత నేతలే ఉండాలనే రూల్ ఉందా..? రాష్ట్ర కార్యలయం దాటి ఢిల్లీ వినువీధుల్లో అధిష్టాన పెద్దలతో కుస్తీ పడుతోంది. అధ్యక్ష రేసులో నిన్నటి దాకా కొత్త పాత నేతల పేర్లు వినిపించాయి. నేడు అది వార్ వన్ సైడ్ అన్నట్టు కొత్త నేతల పేర్లే ఫోకస్ అవుతున్నాయి. అధ్యక్షపగ్గాలు చేపట్టడానికి మాకేం తక్కువ అన్నట్టు మొన్నటి దాకా అందరు పోటీ పడి ఎవరికి వారు పైరవీలు చేసుకోవడంలో బిజీబిజీగా ఉండిపోయారు. కానీ పాత కొత్త నేతల పంచాయితీ రాష్ట్ర బీజేపీలోనే కాదు ? ఢిల్లీ పెదలకు కూడా గందరగోళంగా తయారైన నేపథ్యంలో పాత బీజేపీ నేతలంతా డైలామాలో పడినట్లు తెలుస్తోంది

-3లో





## ఇది మాటలకందని మహా విషాదం

- బాధితులను కలిసి వారితో రోజంతా గడిపాం
- ఇది మాటలకు అందని మహా విషాదం
- ప్రజల బాధలను చూసి చలించిపోయాం
- వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక..

## కేసీఆర్‌కు రాజకీయ జీవితం
# ఇచ్చిందే కాంగ్రెస్

- బీఆర్ఎస్ నేతలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారు
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఉద్దండులైన న్యాయవాదులతో వాదించేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని
- బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను నేను నా సొంత అక్కలుగానే భావించా
- బీఆర్ఎస్ నేతలకు దేవుడు జ్ఞానం ప్రసాదించాలి..
- "అక్కల క్షేమం కోరే చెబుతున్నా... వాళ్ల ఉచ్చులో పడొద్దు.
- 17 కోర్సులను ప్రవేశపెట్టబోతున్నాం
- అందుకే దేశంలో నిరుద్యోగం పెరుగుతోంది



హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రాజకీయ జీవితం ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు. హరీష్‌రావును కూడా గతంలో మంత్రిగా కాంగ్రెస్ చేయలేదా..? అని ప్రశ్నించారు. గురువారం నాడు తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో ఉద్దండులైన న్యాయవాదులతో వాదించేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. "బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను నేను నా సొంత అక్కలుగానే భావించా. సీతక్కపై సోషల్ మీడియాలో అవమానించేలా మీమ్స్ పెడుతున్నారు. ఆదివాసీ ఆడబిడ్డను అవమానించినట్లు కాదా..? సొంత చెల్లెల్ని జైల్లో పెట్టినా ఢిల్లీ వెళ్లి రాజకీయ ఒప్పందం చేసుకున్న నీచులు వారు. అక్కా మీరు వాళ్ల ఉచ్చులో పడొద్దు. మీ ముందు కింద - మిగతా3లో

## పీర్జాదిగూడ దర్బార్ ఫ్యామిలీ అండ్ రెస్టారంట్ బార్ లో ఫుడ్ ఇన్స్పెక్టర్ ల తనిఖీలు

భారీగా బయటపడుతున్న కుళ్లిపోయిన ఆహార పదార్థాలు

ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న దర్బార్ ఫ్యామిలీ రెస్టారెంట్ బార్

వెంటనే తొలగించాలంటూ మహిళా సంఘాలు ఆందోళన








**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగష్టు 01** మేడ్చల్ జిల్లా పీర్జాది గూడ లోని దర్బార్ బార్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో కుళ్లిన ఆహార పదార్థాలు అమ్ముతున్నారన్న సమాచారంతో రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ హైదరాబాద్ ఛైర్మన్ దత్తాత్రేయ ఫిర్యాదు మేరకు దర్బార్ రెస్టారెంట్ లో ఫుడ్ ఇన్ స్పెక్టర్ ధర్మేందర్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేసి కుళ్లిన గడువు ముగిసిన ఆహార పదార్థాలు సీజ్ చేసి పరీక్షలకు పంపారు. కాగా కుళ్లిన,తేదీ ముగిసిన ఆహార పదార్థాలు అమ్మి వినియోగదారుల అనారోగ్యానికి కారణం అవుతున్న రెస్టారెంట్లు,హోటళ్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని దత్తాత్రేయ అధికారులను డిమాండ్ చేశారు.

# బ్యాంక్‌లో అక్రమాలు

బినామీల పేర్లతో రుణాలు..

ఈడీ సోదాల్లో విస్తుపోయే నిజాలు..

మహేష్ కో-ఆపరేటీవ్ బ్యాంకులో రూ.300 కోట్ల నిధుల గోల్‌మాల్‌కు సంబంధించిన కేసులో కీలక పరిణామం




హైదరాబాద్

మహేష్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. ఓసారి బ్యాంకు సర్వర్ హ్యాక్ చేసి సైబర్ నేరగాళ్లు కోట్లు కొట్టేస్తే.. ప్రస్తుతం బ్యాంకు అధికారులే అక్రమాలకు పాల్పడిన ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. హైదరాబాద్‌లోని మహేష్ కో-ఆపరేటీవ్ బ్యాంకులో రూ.300 కోట్ల నిధుల గోల్‌మాల్‌కు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండు రోజులుగా ఈడీ అధికారులు చేస్తున్న సోదాల్లో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. బ్యాంక్ ఉద్యోగులు కుమ్మక్కై భారీ అక్రమాలకు - మిగతా3లో



## జులై 30న కేరళకు రెడ్ అలర్ట్ జారీ చేశాం

- ఐఎండీ చీఫ్ మహాపాత్ర
- వర్షాలకు సంబంధించి ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసినట్లు వెల్లడి
- ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లకూ హెచ్చరికలు జారీ చేశామన్న ఐఎండీ
- వాయనాడ్ ఘటనపై అమిత్ షా వర్సెస్ విజయన్ నేపథ్యంలో ప్రకటన

## నేడు అసెంబ్లీలో
# జాబ్ క్యాలెండర్

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలను రూపొందించాలని నిర్ణయం
- నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు
- తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీకి కేబినెట్ ఆమోదం
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్
- ఉత్తమ్ అధ్యక్షతన కొత్త రేషన్ కార్డులపై కేబినెట్ సబ్ కమిటీ
- రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు విడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన పొంగులేటి



హైదరాబాద్

రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది నిర్దిష్టమైన కాల వ్యవధిలో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు జాబ్ క్యాలెండర్‌ను కేబినేట్ ఆమోదించింది అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 2వ తేదీన అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. కేరళలో వయనాడ్‌లో భారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడి చాలా మంది చనిపోయారు. కేరళలో జరిగిన విషాదంపై తెలంగాణ కేబినేట్ సంతాప తీర్మానం ఆమోదించింది. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసింది. ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు ముందుకు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల జారీతో పాటు రాష్ట్ర ప్రజలందరి హెల్త్ ప్రొఫైల్‌తో హెల్త్ కార్డులను జారీ - మిగతా3లో

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
2 శుక్రవారం 2 ఆగస్టు 2024

# సీఎం డిప్యూటీ సీఎం ల దిష్టిబొమ్మలను దగ్ధం చేసిన కుత్బుల్లాపూర్ మహిళా నాయకురాల్లు ....





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 01:** తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో బిఆర్ఎస్ మహిళా ప్రజా ప్రతినిధులైన సబితా ఇంద్రారెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లు చేసిన అహంకారపూరిత మాటలను నిరసిస్తూ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆదేశాల మేరకు మహిళలు బిఆర్ఎస్ పార్టీ నాయకురాల్లు మహాధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాల్లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు వారి చిల్లర రాజకీయాల కోసం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని లక్ష్యంగా చేసుకొని మహిళలను నమ్ముకుంటే మోసపోతావ్ అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇదేనా నువ్వు నేర్చుకున్న సంస్కారం అన్నారు. నిండు సభలో మహిళలపై ఇలా అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలపై స్పీకర్ చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు వంటింటికే పరిమితం కాకూడదని స్థానిక సంస్థలలో యాభై శాతం రిజర్వేషన్లను అమలు పరిచి రాజకీయాలలో వారిని ప్రోత్సహించిన చరిత్ర గత ప్రభుత్వానిదైతే మహిళలను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసే బుద్ధి కాంగ్రెస్ నాయకులదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎంలను కన్నది కూడా ఒక మహిళ నే నీవు కన్నది ఒక మహిళ నేఅర్ధాంగి గా నీ ఇంటి ఇల్లాలు కూడా ఒక మహిళ నే అనే విషయాన్ని మరిచి నిస్సిగ్గుగా మాట్లాడడం సభ్యసమాజాన్ని తల దించుకునే లా చేసిందని ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లు సబితక్కకు మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో మిమ్ములను ఎక్కడికక్కడ అడ్డుకుంటూ రోడ్డుపై తిరగనివ్వమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాల్లు సీనియర్ మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో తల్లిపాల వారోత్సవాలు



షణ్ముఖ వెలుగు పినపాక నియోజకవర్గం ఆగష్టు 01: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గడ్డం పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల అంగన్వాడి సెక్టార్ 1 లో తల్లిపాల వారోత్సవాలు ఒకటి నుండి ఏడవ తారీకు వరకు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రమాదేవి మాట్లాడుతూ బాలింతలకు మరియు ప్రెగ్నెన్సీ స్త్రీలకు పుట్టిన పిల్లలకు మొర్రు పాలు ఆరు నెలల వరకు పిల్లలకు తాగించాలని ఆ పాలలో విటమిన్స్ పోషకాలు ఉంటాయని తెలియజేశారు అలాగే తల్లిపాలు మరియు దాని ప్రాముఖ్యత గురించి తల్లి పాలు శిశువు యొక్క పోషక అవసరాలకు ప్రత్యేకంగా సరిపోతాయి మరియు అనేక అనారోగ్యాలు మరియు వ్యాధుల నుండి శిశువును రక్షించే రోగనిరోధక మరియు శోథ నిరోధక లక్షణాలతో సమృద్ధిగా ఉంటుంది.తల్లి పాలు తల్లి మరియు బిడ్డ మధ్య బంధాన్ని ఏర్పరుస్తాయి. తల్లి పాలిచ్చే సమయంలో తన బిడ్డను దగ్గరగా పట్టుకున్నప్పుడు శిశువు తన తల్లిని అనుభూతి చెందుతుంది, వాసన చూస్తుంది మరియు చూడగలదు. ఇది తల్లి బిడ్డ మధ్య సన్నిహిత ప్రేమ పూర్వక సంబంధాన్ని నిర్మించడంలో సహాయపడుతుంది. శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను సరైన నిష్పత్తిలో సరఫరా చేస్తుంది. అలర్జీలు అనారోగ్యం ఊబకాయం నుండి రక్షిస్తుంది. ఇది దయాబెటిస్ క్యాన్సర్ వంటి వ్యాధుల నుండి రక్షిస్తుంది. తల్లి పాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి తాజాగా శుభ్రంగా సురక్షితంగా ఉంటాయి. చెవి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. ఇది సులభంగా జీర్ణమవుతుంది - మలబద్ధకం, అతిసారం లేదా కడుపు నొప్పి ఉండదు. తల్లిపాలు అండాశయ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ బోలు ఎముకల వ్యాధి మొదలైన వాటి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పిల్లలు పెరిగేకొద్దీ ఆరోగ్యకరమైన బరువులు ఉంటాయి. ఇందులో వ్యర్థాలు ఉండవు అని అన్నారు.

ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ సెక్రటరీ పద్మ విఒ నాగేశ్వరరావు అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన గర్భిణీ స్త్రీలు బాలింతలు డ్వాక్రా మహిళలు తదితరులు హాజరయ్యారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

బిసి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు అరె రమేష్



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఆగష్టు 01:** బిసి కుల గణన చేపట్టి,బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు అరె రమేష్ పేర్కొన్నారు. గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో బిసి సంఘాల నాయకుల తో సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడుతు స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 48 శాతానికి పెంచుతామన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి హామీ నెరవేర్చాలని కుల గణన చేపట్టి బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లేదంటే ఎన్నికలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కుల గణన పై ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో బిసిల జనగణన చేపడుతామని హామీలు ఇచ్చారని జన గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే సర్పంచ్, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు జరపాలని బీసీ సంఘం తరుపున ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడి పెళ్ళి గంగారెడ్డి బిసి యువజన సంఘం నాయకులు మాలేపు శ్రీనివాస్ గుమ్మల నరేష్,లోక శ్రీనివాస్ రాధరపు లింగం కత్రోజు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దా పూర్ ప్రిన్సిపాల్ ను కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి రూరల్ ప్రతినిధి ఆగష్టు 01:** కోరుట్ల నియోజకవర్గంలోని పెద్దా పూర్ గురుకుల పాఠశాలలో మొన్న ఆరె పేట పేట గ్రామానికి చెందిన బాలుడు మృతిచెందడం ఇద్దరు బాలురు అనారోగ్యం పాలవడంతో హాస్టల్ లో ఏమి జరిగిందని అలాగే మౌలిక వసతుల గురించి ఇంచార్జి ప్రిన్సిపాల్ వేల్పూరి మహిపాల్ రెడ్డి ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ వివరణ ఇస్తూ అరె పేట కు చెందిన అబ్బాయికి ఫిట్స్ రావటంతో వెంటనే వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని ఆసుపత్రి కి తీసుకు వెళ్ళే లోపే ఆలా జరిగిందని చెప్పారు. ఇంకా ఇద్దరు పిల్లలు అనారోగ్యం తోనే ఆసుపత్రిలో చేర్పించామని వారు కోలుకుంటున్నారని చెప్పారు. 55 సంవత్సరాల క్రితం నిర్మించిన శిథిలావస్థలో ఉన్న హాస్టల్ గదులు ఉన్నాయని వాటిని చూపించారు. అలాగే భోజనశాల కూడా 200 మందికి మాత్రమే సరిపడా ఉందని మొత్తం విద్యార్థులు 547 మంది ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల శ్రీధర్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మ్యాకల తుకారాం కోరుట్ల డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్ రాష్ట్ర నాయకులు రాస భూమయ్య,మెట్ పల్లి మండల అధ్యక్షులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ నాయకులు శేర్ల గంగాధర్ విద్యార్థుల తల్లిదండ్రులు చిలివేరి లక్ష్మి రాజం గోల్కొండ అనీల్ ఎగుర్ల రాజేష్ కొండా శ్రీనివాస్ సంటి చంద్రబాబు, చిలివేరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా అమరవాది ని కలిసిన మైలారపు లింబాద్రి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగష్టు 01:** జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడు మైలారపు లింబాద్రి మైలారపు రాంబాబు లు హైదరాబాదులో ఉన్న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీ నారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన లింబాద్రిని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు సన్మానించారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 01:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం ధర్మారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిప్పలపల్లి (వంగాల ) రాములు భార్య అనారోగ్యం తో మరణించడం తో వారి కుటుంబాన్ని పరామర్శించి 5000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన లక్ష్మీదేవి కాల్వ మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు మథ్యాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు కప్పల రాజేష్ బైరెడ్డి సందీప్ రెడ్డి మారి శెట్టి మల్లేష్ నల్లమాద సతీష్ కంబాల వీరయ్య కోర్ణ మహేష్ కప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ అజయ్ యాదవ్



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగష్టు 01:** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ద్వారకా నగర్ కల్వర్టు పనులకు నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.16 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తే ఈ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం సులభంగా ఉంటుందని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ కమీషనర్ రామలింగం డీఈ చిరంజీవి కార్పొరేటర్లు కాటపల్లి లత రాంచంద్రారెడ్డి సీసా వెంకటేష్ గౌడ్ కంటెస్టెడ్ కార్పొరేటర్ పొన్నం తరుణ్ గౌడ్ మాజీ ఎంపీటీసి శారద కిషన్ చారీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫక్కిర్ హరినాథ్ రెడ్డి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జి సమతా యాదవ్ నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీల వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతించిన పేట భాస్కర్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల క్రైం ప్రతినిధి ఆగష్టు 01:** ఎస్సీ వర్గీకరణ కావాలని గత ముప్పై సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమానికి ఊపిరినిస్తు ఎస్సీ ఎస్టీల వర్గీకరణ అవసరమని సుప్రీం కోర్టు ఇచ్చిన సంచలనాత్మకమైన తీర్పును తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ స్వాగతించారు.

తన కార్యాలయంలో పేట భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అంశాలను కేంద్ర ప్రభుత్వ పరిధి నుండి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి తేవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీర్పును స్వాగతిస్తూ వెంటనే తెలంగాణ లో విద్యా, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు చేస్తామనడం శుభ సూచక మని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటం అమరుల త్యాగాలు వృధా పోలేవని వర్గీకరణ వల్ల ఎస్సీ ఎస్టీ ఉప కులాలు అభివృద్ధి లోకి వస్తారని పేట భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సురభి నవీన్





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగష్టు 01:** మెట్ పల్లి పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడ మాస వన భోజనాలు సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు బొడ్ల రమేష్ మద్దెల లావణ్య బొడ్ల నగేష్ సుంకేట విజయ్ బొడ్ల నరేష్ పిన్నాల రాఘవరెడ్డి, కొల్లేపు శ్రీను కలికోట శ్రీకాంత్ బొడ్ల గౌతమ్ జెట్టి రూపేష్ బీమా నాతి విజయ్ బాతు భాస్కర్ సాయి ప్రసాద్ శ్రీనివాస్ శంభోజీ వివేక్ అరిగేలా రాకేష్ అనిల్ మారుతి రణధీర్ మహేష్ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్‌లో అక్రమాలు..




-మొదటిపేజీ తరువాయి

పాల్పడినట్లు ప్రాథమికంగా తేలింది. పూర్తిస్థాయిలో విచారణ చేస్తే అసలు విషయాలు మరిన్ని బయటపడే అవకాశాలు ఉన్నాయి. బ్యాంక్‌కు సంబంధించిన నిధులను భారీగా దారిమళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈడీ అధికారులు మహేష్ బ్యాంక్‌లో సోదాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

### ఈడీ అధికారులు ఏమన్నారంటే..

హైదరాబాద్‌లోని మహేష్ కో–ఆపరేటివ్ బ్యాంక్‌లో భారీ అక్రమాలు జరిగాయని ఈడీ అధికారులు స్పష్టంచేశారు. రెండు రోజుల పాటు బ్యాంక్‌లో సోదాలు చేసినట్లు తెలిపారు. ఈ సోదాల్లో కోటి రూపాయిల నగదుతో పాటు 5 కోట్ల రూపాయిల విలువైన ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అనర్హులకు రూ.300 కోట్ల రుణాలు ఇచ్చినట్లు గుర్తించామని తెలిపారు. 1800 మందికి డమ్మీ గోల్డ్‌లోన్స్ ఇచ్చినట్లు తమ సోదాల్లో తేలిందన్నారు. పలు రుణాలకు తక్కువ వడ్డీ వసూలు చేసినట్లు గుర్తించినట్లు చెప్పారు. రుణాలన్నీ బినామీల పేర్లతో కుటుంబసభ్యులే తీసుకున్నారన్నారు. బ్యాంక్‌లోని డబ్బు వివిధ మార్గాల ద్వారా పక్కదారి పట్టిందని ఈడీ తెలిపింది. తప్పుడు ఆస్తి పత్రాలతో భారీ రుణాలు మంజూరు చేశారని, వక్ఫ్‌బోర్డ్‌కు చెందిన పలు ఆస్తులకు లోన్స్ ఇచ్చారని ఈడీ పేర్కొంది.

### గత రెండు రోజులుగా..

మహేష్ కో–ఆపరేటీవ్ బ్యాంకులో రూ.300 కోట్ల నిధుల గోల్‌మాల్‌కు సంబంధించిన కేసులో బ్యాంకు ప్రమోటర్ల ఇళ్లు, కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం సోదాలు నిర్వహించింది. హైదరాబాద్‌లోని ఆరు వేర్వేరు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. నకిలీ పత్రాలు సృష్టించడం, నిబంధనలకు విరుద్ధంగా రూ.300 కోట్లకుపైగా రుణాల మంజూరు, బ్యాంకు నుంచి రూ.18.30 కోట్లు దారి మళ్లింపు ఆరోపణలపై ఈడీ విచారణ చేస్తోంది. దీనిలో భాగంగా బ్యాంకు చైర్మన్ రమేష్ కుమార్ బంగ్, వైస్ చైర్మన్ పురుషోత్తమదాస్, ఎండీ ఉమేష్ చంద్‌కు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేసిన ఈడీ బృందాలు కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలను సేకరించిన విషయం తెలిసిందే.

## వ్యాప్తి చెందుతున్న సీజనల్ వ్యాధులు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఈ ఏడాది భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి పెరుగుతున్నాయి. జీహెచ్ఎంసీ పరిధిలో డెంగ్యూ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలపై డెంగ్యూ ప్రభావం ఉన్నట్లు సమాచారం. నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి, నిలోఫర్ లో డెంగ్యూ జ్వరాలతో వస్తున్న పిల్లల సంఖ్య పెరుగుతోంది. డెంగ్యూ ఫీవర్ పట్ల నిర్లక్ష్యం చేయొద్దని వైద్యులు సూచిస్తున్నారు. ఐదారు రోజులకు పరిస్థితి విషమిస్తుందని హెచ్చరిస్తున్నారు. నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీజెస్ కంట్రోల్ నివేదిక ప్రకారం తెలంగాణలో జులైలోనే 722 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకు మొత్తం 1800 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని నివేదిక పేర్కొంది. జనవరి నుంచి జూన్ వరకు 1,078 డెంగ్యూ కేసులు నమోదవ్వగా... జులై చివరి నాటికి ఈ సంఖ్య 1,800కి పెరిగింది. వీటిలో 60 శాతం కేసులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నమోదయ్యాయి. మిగిలిన కేసులు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో రికార్డు అయ్యాయి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా డెంగ్యూ కేసుల్లో తగ్గుదల కనిపిస్తుంది. 2019లో 13,331 కేసులు, ఏడు మరణాలు రికార్డు కాగా, 2020లో 2,173 కేసులు, 2021లో 7,135 కేసులు. 2022లో 8,972 కేసులు, మరియు 2023లో 8,016 కేసులు, ఒక మరణం నమోదయ్యాయని లెక్కలు చెబుతున్నాయి.తెలంగాణ వ్యాప్తంగా డెంగ్యూ కేసుల్లో జీహెచ్ఎంసీ పరిధిలోనే 60 శాతం కేసులు నమోదయ్యాయి. డెంగ్యూ బాధితుల నుంచి ప్లేట్లెట్ కోసం అభ్యర్థనలు పెరుగుతున్నాయని బ్లెడ్ బ్యాంకుల నిర్వాహకులు తెలిపారు.అకస్మాత్తుగా హై ఫీవర్ రావడం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కంటి కదలికతో నొప్పి తీవ్రమవుతుండడం, కండరాలు, కీళ్ల నొప్పులు, రుచి, ఆకలి లేకపోవడం, ఛాతీ, శరీరంపై దద్దుర్లు, వికారం, వాంతులు, రక్తపు వాంతులు, ముక్కు, నోరు, చిగుళ్ల నుంచి రక్తస్రావం, నిద్రలేమి, దాహం అనిపించడం, నోరు ఎండిపోవడం, పల్స్ పడిపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిదోమల ద్వారా సంక్రమించే వ్యాధులను నియంత్రించేందుకు ముందు జాగ్రతలు తీసుకోవాలి. పొత్తికడుపు నొప్పి, వాంతులు, రక్తస్రావం వంటి తీవ్రమైన లక్షణాల ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇంటి లోపలకు దోమలు రాకుండా దోమ తెరలను ఉపయోగించాలి. బయట ఉన్నప్పుడు పొడవాటి దుస్తులు ధరించండి. ఇంటి తలుపులు, కిటికీలు మూసి ఉంచాలి.వర్షాలు పెరిగే అవకాశం ఉందని, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. తలుపులు, కిటికీలకు దోమతెరలు అమర్చుకోవాలని, ఉదయం, సాయంత్రం దోమలు ఎక్కువగా ఉండే సమయాల్లో తలుపులు, కిటికీలు మూసి ఉంచాలని సూచించింది. సెప్టిక్ ట్యాంకులను కప్పి ఉండాలని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు తెలిపారు. ఇళ్ల చుట్టూ నిలిచిన నీటిని తొలగించడానికి వారానికోసారి "ఫ్రైడే డ్రై డే" పాటించాలని అధికారులు సూచించారు.

## కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం..
## మండిపడ్డ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మేం ముగ్గురం మహిళా ఎమ్మెల్యేలం సభలో నిల్చొని ఉంటే.. అయ్యో పాపం అనాల్సింది పోయి.. కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించిందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలులు సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మితో కలిసి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలు అవుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాస్వామ్యం, ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన, సోనియా నాయకత్వం అని ఊదరగొడుతున్నారు. ఎన్నికలకు ముందు ప్రజా పాలన అంటే ఎలా ఉంటుందో మార్పు తీసుకొస్తారన్న నమ్మకంతో ఆడబిడ్డలందరూ కాంగ్రెస్‌కు ఓటేశారు. గ్యాస్ సబ్సిడీ, మహిళలకు నెలకు రూ. 2500 వంటి హామీలకు ఆడబిడ్డలు ఆకర్షితులై గెలిపించారు. కానీ రాష్ట్రంలో ఏం జరుగుతుంది.. రోజు ఉదయం లేస్తే ఏ టీవీలో ఏం వార్త కనిపిస్తుందో, ఏ పేపర్‌లో ఏ వార్త చదవాల్సి వస్తుందో అని అమ్మాయిల తల్లిదండ్రులు వణికిపోతున్నారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలపై మొన్న అసెంబ్లీలో మాట్లాడిన 48 గంటల్లోపే హైదరాబాద్ నగరంలో ఐదుగురిపై అత్యాచారం జరిగింది. కానీ ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. కనీసం ప్రభుత్వం నుంచి స్పందన లేదు అని సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. అత్యాచార ఘటనలపై మాట్లాడుదామని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అంటే నాలుగున్నర గంటలు నిలిచి ఉంటే కూడా కనీసం మైక్ ఇవ్వడానికి భయపడుతున్నారు. ఎందుకు ముఖ్యమంత్రికి భయం. ఆడబిడ్డలకు మైక్ ఇస్తే వాస్తవం మాత్రమే మాట్లాడుతారు. తిమ్మినిబమ్మిని చేసే శక్తి మాకు లేదు. కనీసం మైక్ ఇవ్వలేదు. సీఎంగా రేవంత్ ఉన్నప్పుడు అసెంబ్లీలో ముగ్గురు ఆడబిడ్డలు నాలుగున్నర గంటల పాటు నిలబడి ఉంటే కూడా మైక్ ఇవ్వలేదనే మాట చరిత్రలో ఉండిపోతుంది. ఆ సీటు వైపు చూస్తుంటే.. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ గుర్తుకు వచ్చారు. ఇవాళ వీరందరూ కనిపించారు. ఆడబిడ్డలు నిల్చున్నారు వారికి అవకాశం ఇవ్వండి అని వారు అనేవారు. మిగతావి తర్వాత మాట్లాడుదాం అనేవారు. కానీ ఇవాళ మేం నిల్చుంటే కాంగ్రెస్ సభ్యుల ముఖాల్లో రాక్షసానందం కనిపించింది. ఆశ్చర్యమేసింది. ఒక్కరు కూడా అవమానంగా ఫీల్ కాలేదు.. వారి రాక్షసానందం చూస్తే బాధ అనిపించింది అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

# బొమ్మరాసి పేటలో పట్టపగలే జోరుగా అక్రమ మట్టి దందా








### పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు

**షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి ఆగష్టు 01:** శామీర్ పేట మండలంలోని బొమ్మ రాసి పేట గ్రామ పంచాయతీ పరిధిలోని లియోనియా రిసార్ట్స్ ను ఆనుకోని ఉన్న గ్రీన్ లీఫ్ వెంచర్ లో యదేచ్ఛగా పట్టపగలే ఎర్ర మట్టి తవ్వకాలు చేస్తున్నారు. మట్టి వ్యాపారులు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఎక్కడబడితే అక్కడ ఇష్టానుసారంగా చెరువులు కుంటల్లో అడ్డూ అదుపు లేకుండా తవ్వకాలు చేస్తూ లక్షల రూపాయలు జేబులో వేసుకుంటున్నారు. అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేస్తే తప్పా వెంచర్ లో మట్టి రవాణా జరుగుతున్న అక్రమ తవ్వకాల వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదని సర్వత్రా విమర్శలు వినపడుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా మట్టి తవ్వేస్తున్నారు. పట్టపగలే నిర్భయంగా బొమ్మ రాసి పేట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ శివారు వెంచర్ లో నుండి హిటాచి తో మట్టిని తవ్వి 20 టిప్పర్ లతో తరలిస్తున్నారు. ఇంత బహిరంగంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న అధికారులు మాత్రం స్థానికులు ఫిర్యాదులు చేస్తే తప్ప పట్టించుకున్న పాపాన పోవడం లేదు. రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారుల కనుసన్నల్లో సన్నలోనే ఇట్టి తవ్వకాలు జరుగుతున్నాయి అంటూ స్థానికుల నుంచి పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎర్ర మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### శామీర్ పేట ఎమ్మార్వో యాదగిరి వివరణ

అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మట్టి రవాణా చేస్తున్న లారీలు పై కేసు నమోదు చేస్తామని ఆయన వివరణ ఇచ్చారు.

# నేడు అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్

-మొదటిపేజీ తరువాయి

చేయాలని కేబినేట్ చర్చించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను ఖరారు చేసేందుకు రెవెన్యూ శాఖ మంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి, సివిల్ సప్లయిస్ మంత్రితో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. త్వరలోనే అర్హులైన పేదలందరికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ప్రకటించారు.

క్రీడాకారులు ఈషా సింగ్, నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్‌లో 600 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నిఖత్ జరీన్‌కు, సిరాజ్‌కు గ్రూప్ -1 స్థాయి ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల విధి నిర్వహణలో మరణించిన ఇంటెలిజెన్స్ డీజీ రాజీవ్ రతన్ కుమారుడు హరి రతన్‌కు మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం ఇవ్వాలని కేబినేట్ తీర్మానించింది. ఇటీవల విధి నిర్వహణలో చనిపోయిన అడిషనల్ డీజీ మురళి కుమారుడికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.



గౌరవెల్లి ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన కుడి, ఎడమ కాల్వలు పూర్తి చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రెండు వేల ఎకరాల భూసేకరణ చేపట్టేందుకు అవసరమయ్యే నిధులతో సవరణ అంచనాలను రూపొందించాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల రాష్ట్ర గవర్నర్ ప్రభుత్వానికి తిరిగి పంపించిన ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి కేబినేట్ చర్చించింది. తిరిగి ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపించాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. రెండో విడతగా చెల్లించాల్సిన బకాయిల చెల్లింపులకు ఆమోదం తెలిపింది. అవసరమైతే ఇథనాల్, విద్యుత్తు ఉత్పత్తికి అక్కడి ఫ్యాక్టరీల్లో ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చర్చించింది. ఇండస్ట్రీస్ మినిస్టర్ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ బాధ్యతలు అప్పగించింది. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటిని శామీర్‌పేట చెరువు నింపి, అక్కడి నుంచి హైదరాబాద్‌లో ఉన్న జంట జలాశయాలు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు తరలించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 15 టీఎంసీలను తరలించి, అందులో 10 టీఎంసీలతో చెరువులు నింపి, మిగతా నీటిని హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వినియోగించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాక రేపుతున్న బీజేపీ అధ్యక్ష పదవి



**హైదరాబాద్ :** బీజేపీలో అధ్యక్ష పదవి కాక రేపుతోంది. అధ్యక్షులు ఎవరు ఈటల రాజేందరా..? డీకే ఆరుణా..? రోజుకొక పేరు తెరమీదకు వస్తుండటంతో ఢిల్లీ పెద్దలు ఎవరికి పగ్గాలు అప్పజెపుతారన్నది అంతుపట్టడం లేదు. ఇంతకీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై అంత చర్చ ఎందుకు?.. అధ్యక్ష పదవికి పార్టీలో కొత్తగా చేరిన నేతలు పనికి రారా..? పాత నేతలే ఉండాలనే రూల్ ఉందా..? లేక నరనరాన మత భక్తి నింపుకుంటేనే పదవులుంటాయా..? అందుకు బండి సంజయ్, కిషన్ రెడ్డిలే నిదర్శనమా..? రాష్ట్ర బీజేపీలో అధ్యక్ష పీఠం పంచాయితీ మరింత ముదురుతోంది. పార్టీ రాష్ట్ర కార్యలయం దాటి ఢిల్లీ వినువీధుల్లో అధిష్టాన పెద్దలతో కుస్తీ పడుతోంది. అధ్యక్ష రేసులో నిన్నటి దాకా కొత్త పాత నేతల పేర్లు వినిపించాయి. నేడు అది వార్ వన్ సైడ్ అన్నట్టు కొత్త నేతల పేర్లే ఫోకస్ అవుతున్నాయి. అధ్యక్షపగ్గాలు చేపట్టడానికి మాకేం తక్కువ అన్నట్టు మొన్నటి దాకా అందరు పోటీ పడి ఎవరికి వారు పైరవీలు చేసుకోవడంలో బిజీబిజీగా ఉండిపోయారు. కానీ పాత కొత్త నేతల పంచాయితీ రాష్ట్ర బీజేపీలోనే కాదు ? ఢిల్లీ పెదలకు కూడా గందరగోళంగా తయారైన నేపథ్యంలో పాత బీజేపీ నేతలంతా డైలామాలో పడినట్లు తెలుస్తోంది.

జాతీయ స్థాయిలో మోడీ, అమిత్ షా వర్సెస్ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, నితిన్ గడ్కారీల మధ్య బీజేపీలో గ్రూప్ వార్ నడుస్తోంది. మోడీ, అమిత్ షాలు ఆర్ఎస్ఎస్‌కు పార్టీలో ప్రాధాన్యత తగ్గించాలని చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే మోడీ క్రేజీ తగ్గుతున్న నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ అప్రమత్తం అవుతోందంటున్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో బీజేపీకి సోలో మెజార్టీ రాకపోవడంతో మోడీ క్రేజ్ తగ్గిందనడానికి అదే నిదర్శనమన్న వాదన ఆర్ఎస్ఎస్ వినిపిస్తుంది. అందులో భాగంగానే మోడీ అమిత్ షాలు ఒకవైపు ఆర్ఎస్ఎస్ ఒకవైపు అన్న చందంగా బీజేపీ పరిస్థితి మారిందంట.ఆర్ఎస్ఎస్ నేతలంతా ఒకవైపు, నాన్ ఆర్ఎస్ఎస్ నేతలంతా మరోవైపు అన్నట్టుగా డిల్లి తరహా వ్యవహారమే రాష్ట్ర బీజేపీలో కనిపిస్తోంది. అందుకు నిదర్శనం పాత నేతలైనా కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చి, మిగతా పార్లమెంట్ సభ్యులకు మొండి చేయి చూపించడమే అంటున్నారు. అది మిగితా సభ్యులకు తెలిసినా అవకాశం వచ్చే వరకు బీజేపీని అంటిపెట్టుకుని ఉండాలని భావిస్తున్నారంట. కొత్తగా పార్టీలో చేరి ఎంపీలైన నేతలు తమకు పార్టీ పరంగా అవకాశం రాకపోతే కచ్చితంగా తమ భవిషత్ చూసుకునే పరిస్థితి కనిపిస్తుందంటున్నారు.ఇక మరోవైపు కొత్త నేతలకే రాష్ట్ర అధ్యక్ష పదవని తేలడంతో ఆ పంచాయితి కొత్త నేతల మధ్య కాక రేపుతోంది. ఈ అధ్యక్ష పంచాయితిని చూడలేక సీనియర్ నేతలెవరు పార్టీ కార్యాలయ మెట్లు ఎక్కడానికి ఇష్టపడటం లేదంట. ప్రధానంగా అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్, డీకే ఆరుణ పేరు బలంగా వినిపిస్తుండటంతో అధ్యక్ష పదవి కోసం అశ పడ్డ మిగిలిన నేతలంతా అసంతృప్తితో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఆ క్రమంలో అధికార ప్రతినిధులెవరు కూడా బీజేపీ పార్టీ ఆఫీస్ ధరి దాపుల్లో కనిపించడం లేదు.అధ్యక్ష పదవి ఎవరికి అన్నది అటుంచుతే కొత్త పాత నేతల పంచాయితీని తట్టుకోలేకే గతంలో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, మజితేందర్ రెడ్డి, ఎన్నెం శ్రీనివాస్ రెడ్డి, విజయశాంతి, వివేక్ వెంకటస్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, మధుసుదన చారీలతో పాటు చాల మంది పార్టీకి దూరమయ్యారు. గతంలో వారి విషయంలో పాత నేతలంతా గుర్రుగా వుండి, టార్గెట్ చేసి పార్టీ నుంచి వెల్లేలా చేశారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కూడా అదే తంతూ కొనసాగుతోంది. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను పార్టీ పాత నేతలు టార్గెట్ చేస్తుండటంతో ఆ పార్టీలో ఎవరు ఉండటానికి ఇష్ట పడటం లేదు.ప్రస్తుతం అధ్యక్ష పదవి గనక కొత్త నేతలకు ఇస్తే సహించేది లేదని, సంఘ్ పరివారులు తేల్చిచెప్తున్నారు. అయితే తమ నేతలకే అధ్యక్ష పీఠం దక్కుతుందని ఈటల, డీకే వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. దాంతో ఆ పంచాయతీ పార్టీ శ్రేణులకే అంతుపట్టకుండా తయారైంది. మొత్తమ్మీద అధ్యక్ష పదవి కొత్త నేతకా లేక మత భక్తి నింపుకున్న పాత నేతకా అనేది చర్చనీయంశంగా మారింది.

## డ్రగ్స్ ఆరోగ్యానికి హానికరం యువత వీటికి దూరంగా ఉండాలి

డివైఎఫ్ఐ కృషి

అభినందనీయం హెూప్ న్యూరో డాక్టర్ కృష్ణమూర్తి పిలుపు




**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగష్టు 01:** ఓప్ న్యూరో డాక్టర్ కృష్ణమూర్తి చేతుల మీదుగా డివైఎఫ్ఐ డ్రగ్స్ నిర్మూలన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఓ న్యూరో డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి. అని అన్నారు డివైఎఫ్ఐ యువజన సంఘం కృషి అభినందనీయమని అన్నారు .గంజాయి మారకద్రవ్యాలు నిర్మూలించడం కోసం యువత ను చైతన్య పరచాలి.ఈ ప్రయత్నంలో డివైఎఫ్ఐ యువజన సంఘం కూడా విద్యార్థులను యువకులను చైతన్య పరచడం కోసం అవార్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం మంచిదని అన్నారు. డ్రగ్స్ ముఠాలు విద్యార్థులను యువతను టార్గెట్గా చేసి తమ స్వార్థాల కోసం విద్యార్థులు బలి చేయడం సరైనది కాదని అలాంటి వ్యక్తుల పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలి విద్యార్థులకు మారక ద్రవ్యాలు అందకుండా చూడాలి అని అన్నారు. మాదకద్రవ్యాలు విద్యార్థులకు అందడంతో వాళ్ల ఆరోగ్యం ఏకాగ్రత దెబ్బతింటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతివేల మాణిక్యం పవన్ బసవరాజ్ శ్రీకాంత్ రవి డివైఎఫ్ఐ నాయకులు శివ పాల్గొన్నారు.

## రజకులను ఎస్సీ జాబితాలో ఎస్సీ-ఈ లో చేర్చాలి



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగష్టు 01:** రజక సంఘాల సమన్వాయ కమిటీ రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రజక నర్సింలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రజక సోదరుల్లారా దయచేసి ఇక నుంచి సబ్సిడీ రుణాల కోసం ఆత్మగౌరవ భవనాల కోసం,ఇన్సూరెన్స్ కోసం పింఛన్లు కోసం డబుల్ బెడ్ రూమ్ ల కోసం దోబిఘాట్ లో కోసం,చేపల చెరువుల కోసమో ఒకరిద్దరు పనిచేసుకుంటూ పోతే లాభం లేదు మన ఐక్యతను మన శక్తిని యుక్తిని రాజకీయ పలుకుబడిని రజక సంఘాన్ని కేవలం మన కొద్ది మంది రాజకీయ జీవితాల కోసం,మన స్వార్థం కోసమే పనిచేయకుండా రజక జాతికి బంగారు భవిష్యత్తు కోసం ఇప్పటికైనా ఏకతాటిపైకి వచ్చి కేవలం రజక ఎస్సీ రిజర్వేషన్ అమలు కోసమే పనిచేద్దాం అని అన్నారు దాని ద్వారా కేంద్ర రాష్ట్ర పథకాలు సులువుగా మనకు చేరుతాయి విద్యా ఉద్యోగ సామాజిక న్యాయ రంగాల్లో అభివృద్ధి సాధ్యమని కనుక ఎస్సీ రిజర్వేషన్ సాధిస్తామని అన్నారు.

## కరెంటు షాక్ తో మరణించిన ముక్క రాజు కుటుంబం పట్ల ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగష్టు 01:** ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలో గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఆలేరు పట్టణం రైస్ మిల్ కాలనీ 7వ వార్డులో ఇటీవల కరెంట్ షాక్ తో ప్రమాదవశాత్తు ముక్క రాజు మరణించడంతో విద్యుత్ శాఖ నుండి నష్టపరిహారం అందించే విషయంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవ తీసుకొని విద్యుత్తు అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందరికీ అందే విధంగా చూస్తానని చెప్పారు. ఎమ్మెల్యే తీసుకున్న చొరువ పట్ల కాసుల భాస్కర్ తో పాటు 7వార్డు కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏంఏ ఎజాస్ చింతల ఫణి శ్రీనివాస్ రెడ్డి బీజాని భాస్కర్ నీలం వెంకటస్వామి కలకుంట్ల లోకేష్ జూకంటి సంపత్ పర్శ నరేష్ లు ఎమ్మెల్యే తో పాటు పాల్గొన్నారు.

## చౌళ్ళ రామారం గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 01:** అడ్డ గూడూరు మండలం చౌళ్ల రామారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మధురమ్మ మాట్లాడుతూ అమ్మ పాలు అమృతం లాంటివని అప్పుడే పుట్టిన బిడ్డలకు గంటలోపు పాలు పట్టాలన్నారు.తల్లిపాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను గర్భిణులు బాలింతలు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఎఎన్ఎం జ్యోతి అంగన్వాడి టీచర్లు నిరీక్షణ కవిత ఆశా మహాలక్ష్మి తల్లులు గర్భిణులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

మాస్ లైన్ నాయకుడు కమ్ముకోమటి నాగేశ్వరరావు డిమాండ్







**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగష్టు 01:** కెసీఆర్ నిరవకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసింది. ఆరు గ్యారెంటీ లు ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టో లో ఇచ్చింది రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు పూర్తి కావస్తుంది ఇచ్చిన వాగ్దానాలు అమలులో తాత్సారం కనిపిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. తిరుమలాయపాలెం మండల తహసీల్దారు కార్యాలయం వరకు ప్రదర్శనగా చేరుకుని అనంతరం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమన పల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం డిమాండ్ల పరిష్కారం కోసం తక్షణమే పూనుకోవాలని డిమాండ్ల సాధన కోసం సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ రాష్ట్రవ్యాప్తంగా దశల వారి ఆందోళన లో భాగంగా తిరుమలాయపాలెం తహసీల్దార్ పీ.వీ రామకృష్ణ కు వినతి పత్రం అందజేశారు అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అరులైన వారందరికీ ప్రభుత్వం వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మికుల ప్రకటించిన 12000 జీవన భృతి వెంటనే అమలు చేయాలని భవన నిర్మాణ కార్మికులకు ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలు అమలు చేయాలని బోదకాలు బాధితులకు 6000 రూపాయలు పెంచాలని ఉచితంగా మందులు దోమ తెరలు బియ్యం బోదకాలు బాధితులకు శాతం పేరుతో పెన్షన్లు తగ్గిస్తున్నారని వాటిని పెంచాలని బోదకాలు వ్యాధి వ్యాపించకుండా నివారించాలని గ్రామాలలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వ్యాధులు సోకకుండా అరికట్టాలని దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 8న చలో ఖమ్మం 21న చలో హైదరాబాద్ కార్యక్రమాలను జయప్రదం చేయాలని నాగేశ్వరరావు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు మాస్ లైన్ డివిజన్ నాయకులు ఎడ్లపల్లి నవీన్ వెంకటస్వామి ఆరంపల వెంకన్న వెన్నబోయిన శ్రీనివాసరావు గొడుగు విజయ్ బొమ్మ గాని వెంకన్న మీగడ సత్యం ఉడుగుల మధు ఉన్నాం నరేష్ తిమ్మిడి గొర్రెపాటి వీరయ్య బోదకాలు బాధితులు గొర్రెపాటి నాగమ్మ పూలమ్మ పేర్ల బిక్షం జనక భద్రమ్మ గజ్జి రుక్కమ్మ గొర్రెపాటి మల్లమ్మ నందిపాటి దుర్గమ్మ మల్లె బోయిన కోటయ్య పిడిఎస్ యు నాయకుడు తిమ్మిడి రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పుకు నిరసన తెలిపిన మాల మహానాడు




**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగష్టు 01:** సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లాలో మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నందు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమములో మాల మహానాడు సీనియర్ నాయకుడు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ క్రితంలో ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్రానికి లేదని ఇదే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మర్చిపోయి అదే సుప్రీంకోర్టు రాష్ట్రానికి వర్గీకరణ చేసే హక్కు కల్పించడం ఎంతవరకు సబబు అని గుంతటి వీరభద్రం డిమాండ్ చేశారు విడివిడి కులాల విటిని కలిపి ఒకే గొడుగు కిందికి వచ్చి దానికి షెడ్యూల్ కులాలు అను పేరు పెట్టి విడివిడిగా ఉన్న షెడ్యూల్ తెగల ను కలిపి షెడ్యూల్ ట్రైబ్ గా పేరు పెట్టి భారత రాజ్యాంగంలో పొందుపరిచారు అట్టి కులాలలో విడదీసే హక్కు ఈ రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందా ఎలాంటి కుల గణన జరగకుండా ఆర్డినెన్సు ద్వారా వర్గీకరణ చేస్తాననడం భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించడం కాదా అని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి గుర్తు చేశారు. మాల మహానాడు నాయకుడు ముదుసు జాకో ప్రతాప్ మాట్లాడుతూ కేంద్రం ఎన్డీఏ గవర్నమెంట్ ప్రధాని ఒక కులానికి సపోర్ట్ చేయటం సరికాదని రెండు కులాలను కూడా సమదృష్టితో చూడాలని తెలియజేశారు దామల సత్యం మాట్లాడుతూ సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అనే అధికారాలు ఇవ్వటం సరైనది కాదని దీన్ని వెంటనే వాపస్ తీసుకోవాలని పేర్కొన్నారు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ మాట్లాడుతూ ముందుగా కుల గణన ను చేయకుండా సుప్రీం కోర్టును స్వాగతిస్తూ వర్గీకరణ చేస్తాను అనడం విడ్డూరంగా ఉందని అన్నారు గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఐక్యంగా ఉన్న ఎస్సీ కులాలను విభజిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో మాల మహనాడు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ఖమ్మం నగర అధ్యక్షుడు తురక నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శి కొప్పుల లక్ష్మీ నరసింహారావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ ఉపాధ్యక్షులు కరాటే వేణు కర్నే రాములు ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ బండ్ల జ్యోతి కోశాధికారి ఎజ్జు ఏలియా ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు గాదరి బాబు పంబ నాగేశ్వరరావు కొచ్చర్ల రమేష్ ఎర్ర గంగాధర్ బిందె రమేష్ తప్పెట్ల భాస్కర్ చిరంజీవి కామ సంపత్ నవీన్ బాబు పల్లి ఉపేందర్ పార్వతమ్మ కొట్టే నాగేందర్ కాశీ మల్ల భవాని పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు

## శభాష్ స్మైల్ టీమ్ అంటున్న ప్రజలు అధికారులు






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఆగష్టు 01:** మేడ్చల్ జిల్లా తెలంగాణ రాష్ట్రం మొత్తంలోనే అధికంగా మేడ్చల్ జోన్ లో బాలకార్మికుల చేత వెట్టి చాకిరి చేయిస్తున్న యజమానులను అదుపులోకి తీసుకొని 96 కేసులు నమోదు చేశారు మేడ్చల్ జోన్ లో స్మైల్ టీం సిబ్బంది 365 రోజులు డ్యూటీ చేస్తూ చెత్త సేకరించే వీధి పిల్లలను రోడ్లపై ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర భిక్షాటన చేసే అనాథ పిల్లలను పెద్ద పెద్ద అపార్ట్ మెంట్ ల దగ్గర పనిచేస్తున్న పిల్లలను గుర్తించి సిడబ్ల్యూసి ( చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ) సహకారంతో వారిని రక్షించి బాల రక్షక హెూం లో చేర్పించి వారికి చదువు చెప్పించడం జరుగుతుంది ఆపరేషన్ ముస్కాన్ కన్నా ముందు రెండు నెలలుగా మేడ్చల్ జోన్ అంతటా నిఘా పెట్టిన రెగ్యులర్ స్మైల్ టీం డిసిపి ఉమెన్ సేఫ్టీ వింగ్ సుజనా ఎ హెచ్ టియూ ఇన్ స్పెక్టర్ జేమ్స్ బాబు స్మైల్ టీం అధికారి వెంకటగిరి మేడ్చల్ జోన్ డివిజన్ ఇన్చార్జి గా ఎస్సై మల్లేష్ గౌడ్ సూరారం పోలీస్ స్టేషన్ పేట్ బషీరాబాద్ డివిజన్ ఇంచార్జి ఎస్సై పరుశురాం శామీర్ పేట పోలీస్ స్టేషన్ వీరి ఆధ్వర్యంలో ఏకకాలం లో భారీ ఎత్తున పిల్లలని కాపాడి యజమానులపై కేసులు పెట్టి బాల కార్మికులను రక్షించారు మేడ్చల్ డివిజన్ లో 50 కేసులు నమోదు కాగా పేట్ బషీర్ బాగ్ డివిజన్ లో 46 కేసులు నమోదయ్యాయి విధి నిర్వహణలో ఎలాంటి ఒత్తిడి ఉన్నా వెనుకడుగు వేయకుండా యజమానులపై కేసులు నమోదు చేసిన పోలీస్ అధికారులను,స్మైల్ టీం సిబ్బందిని ప్రజలు అభినందించారు. అలాగే సైబరాబాద్ కి మాత్రమే పరిమితమైన స్మైల్ టీం రాష్ట్రమంతట ఉండాలని అప్పుడే బాల కార్మికులకు రక్షణ ఉంటుందని ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారులు ఆలోచించాలని ప్రజలు కోరుకుంటున్నారు

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు

మహిళ ఎమ్మెల్యేల పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

అడ్డ గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగష్టు 01:** అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ సమావేశాలు చాలా హుందాగా నిర్వహించారని అన్నారు. అసెంబ్లీలో మహిళ ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేషరతుగా మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శనాల అంజయ్య చిప్పలపల్లి మహేంద్ర నాథ్ పూలపల్లి జనార్ధన్ రెడ్డి పొన్నాల వెంకటేశ్వర్లు చౌగోని సత్యం గౌడ్ నాగుల పల్లి దేవగిరి మాదాను ఆంటోని గజ్జెల్లి రవి గూడెపు పరమేష్ బాలెంల పరుశురాములు బాలెంల అరవింద్ గూడపు నరేష్ తాళ్లపల్లి కృష్ణ పయ్యావుల రమేష్ పోలేపాక అబ్బులు మందుల కిరణ్ బాలెంల మల్లేష్ బాబురావు నరేష్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com